సాక్షి
గురువారం | జూన్ | 7 | 2018

## ప్రతీ ఒక్కరు మొక్కలునాటాలి

హసన్‌పర్తి: ప్రతీఒక్కరు మొక్కలు నాటాలని ప్రొఫెసర్ కృష్ణమూర్తి అన్నారు. 'ఓజోన్‌పొర తగ్గుదల- ప్రభావం-పరిక్షణ'అనే అంశంపై కిట్స్ కళాశాలలో బుధవారం సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కృష్ణమూర్తి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఏసీల ద్వారా విడుదలవుతన్న ఫ్లోరో క్లోరో కార్బన్‌ల వల్ల 60శాతం ఓజోన్ పొర దెబ్బతిన్నదన్నారు. మిగిలిన 40 శాతం పొరను కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. భూమిపై 33 శాతం అడవులు ఉండాలని, అయితే ప్రస్తుతం 19 శాతానికి పడిపోయారని వివరించారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ మనోహర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని సూచించారు. ఫిజికల్‌సైన్స్ విభాగాధిపతి రఘుబాబు, పీఆర్వో ప్రభాకారచారి పాల్గొన్నారు.

10 వరంగల్ అర్బన్
గురువారం 07.06.2018



సెమినార్‌లో మాట్లాడుతున్న ప్రొఫెసర్ క్రిష్ణమూర్తి

## ఓజోన్ క్షీణత మానవాళికి ప్రమాదం

నవతెలంగాణ-హసన్‌పర్తి

పర్యావరణాన్ని పరిరక్షించే ఓజోన్ క్రమక్రమంగా క్షీణిస్తోందని, ఇది మానవాళికి పెనుప్రమాదంగా పరిణమించిందని విశ్రాంత ఆచార్యులు ఎస్ క్రిష్ణమూర్తి అభిప్రాయపడ్డారు. కిట్స్ కళాశాల రసాయనశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఓజోన్ క్షీణత, దానివల్ల కలిగే ప్రమాదాలు అనే అంశంపై జరిగిన సెమినార్‌కు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. సూర్య కిరణాల నుంచి వెలువడే అల్ట్రావైలెట్ కిరణాలను భూమిపై నేరుగా పడకుండా ఓజోన్ పొర పరిరక్షిస్తుందని వివరించారు. నిత్యజీవితంలో మానవులు విరివిగా ఉపయోగించే కాలుష్య కారకాల వల్ల ఓజోన్‌పొర ప్రమాదంలో పడిందని వాపోయారు. ఇప్పటికే ఓజోన్ పొర 64 శాతం క్షీణ దశకు చేరిందన్నారు. ఓజోన్ క్షీణత వల్ల జీవకోటి మనుగడే ప్రశ్నార్థకంగా మారే పరిస్థితి ఉందన్నారు. ఇప్పటికైనా కాలుష్య కారకాల పట్ల పౌర సమాజం జాగ్రత్తగా మెదులుతూ ఓజోన్ పొరను పరిరక్షించుకోవాలని కోరారు. కార్యక్రమంలో కిట్స్ డైరెక్టర్ మురళీ మనోహర్, కిట్స్ అధ్యాపకులు డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ ప్రభాకరాచారి, డాక్టర్ రమేష్‌బాబు, డాక్టర్ రణధీర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
Thu, 07 June 2018
epaper.navatelangana.com/c/294530